RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 69 | గురువారం 09 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



ఎన్నికల విజయంపై

## న్యాయపోరు.. సీఎం విజయ్‌కు కొత్త చిక్కులు

తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధినేత సి.జోసెఫ్ విజయ్‌కు మరో కొత్త సవాలు ఎదురైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో టీవీకే విజయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మద్రాస్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీవీకే గెలుపును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ మేరకు స్పందించింది న్యాయస్థానం. సీఎం విజయ్, కేంద్ర ఎన్నికల సంఘం మూడు వారాల్లోగా స్పందించాలని ఆదేశించింది.

2



తెలంగాణలో రూ.300 కోట్ల

# గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి

## సీఎం రేవంత్‌తో కీలక భేటీ

2 లో..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్(కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి ఈరోజు (బుధవారం) కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు రాకేశ్ స్వామి.

తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ. 300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది.



ఇరాన్‌తో కాల్పుల విరమణ

## ఒప్పందం 'టైమ్ వేస్ట్': డొనాల్డ్ ట్రంప్

ఇరాన్‌తో కుదుర్చుకున్న తాత్కాలిక అవగాహన ఒప్పందం కథ ముగిసి పోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. ప్రస్తుతానికి చర్చలు కొనసాగించడానికి మాత్రం అనుమతిస్తానని ఆయన పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు పాల్పడిందన్న ఆరోపణలతో.. ఇరాన్‌కు చెందిన రేవు పట్టణాలైన బందర్ అబ్బాస్, సిరిక్, అలాగే కెస్మ్ ద్వీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా భారీ వైమానిక దాడులు జరిపిన కొద్ది గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది.

2

'కొత్త కేటాయింపు కాదు'..

## తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ



2

సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు.



## తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే..

వార్త 2లో

ఆ ఒప్పందం బయటపెడితే

## రాజీనామాకు సిద్ధం.. సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ(చీఐూూ) సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు.



2



కుండపోత వర్షాలు.. పుణేలో

## కూలిన మూడు అంతస్తుల భవనం..

మహారాష్ట్రను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. పలు జిల్లాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పుణేలో కూడా భారీ వర్షాల కారణంగా ఓ మూడు అంతస్తుల భవనం కుప్పకూలి తీవ్ర కలకలం రేపింది.

విద్యార్థుల వేడి నీళ్ల స్నానాల కోసం సోలార్

## ప్లాంట్ మంజూరు చేస్తాం: పొన్నం

**బిజినిపల్లి:**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినిపల్లి మండలం ఉయ్యాలవాడ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు పాఠశాలలు పునఃప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన పాఠ్యాంశాల పై ఆరా తీశామని, విద్యార్థుల సమస్యల పై అడిగి తెలుసుకున్నామని, విద్యార్థులు స్నానాలు చేయడానికి వేడి నీరు రావడానికి సోలార్ ప్లాంట్ మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించడం జరిగిందని, విద్యార్థులకు అందుతున్న మెనూ అందుతున్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. స్టోర్ రూమ్ లో వంట సరుకుల నాణ్యత పరిశీలించడం జరిగిందని, వంటకగది లో వండిన ఆహార పదార్థాలతో పాటు కూరగాయలు పరిశీలించామని, తాజా కూరగాయలు వంటల్లో ఉపయోగించాలని సిబ్బందికి మంత్రి పొన్నం సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు పాల్గొన్నారు.



2

బద్రీనాథ్ విరాళాల చోరీ

## వివాదం.. ఆలయ సిబ్బందిపై వేటు..

బద్రీనాథ్ ఆలయ విరాళాల అవకతవకలపై దర్యాప్తు చేయడానికి శ్రీ బద్రీనాథ్ - కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) నలుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచే ఈ కమిటీ దర్యాప్తును మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీ బద్రీనాథ్ - కేదార్‌నాథ్ టెంపులు కమిటీ ఓ సిబ్బందిపై వేటు వేసింది.



# తెలంగాణలో రూ.300 కోట్ల గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

## ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి

## సీఎం రేవంత్‌తో కీలక భేటీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్(కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి ఈరోజు (బుధవారం) కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు రాకేశ్ స్వామి. తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది.



ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



# ఎన్నికల విజయంపై న్యాయపోరు.. సీఎం విజయ్‌కు కొత్త చిక్కులు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధినేత సి.జోసెఫ్ విజయ్‌కు మరో కొత్త సవాలు ఎదురైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో టీవీకే విజయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మద్రాస్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీవీకే గెలుపును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ మేరకు స్పందించింది న్యాయస్థానం. సీఎం విజయ్, కేంద్ర ఎన్నికల సంఘం మూడు వారాల్లోగా స్పందించాలని ఆదేశించింది. అలాగే సదరు పిటిషన్లపై కొన్ని ప్రక్రియాపరమైన అంశాలనూ లేవనెత్తుతూ, వాటిని సరిదిద్దుకోవాలని జస్టిస్ వి.లక్ష్మీనారాయణన్ ధర్మాసనం సూచించింది. పెరంబూర్‌లో విజయ్ చేతిలో ఓడిన డీఎంకేకు చెందిన ఆర్‌డీ.శేఖర్, అదే నియోజకవర్గానికి చెందిన దినేశ్, లక్ష్మీనరసింహన్ అనే మరో ఇద్దరు ఓటర్లతో కలిసి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. తిరుచ్చి ఈస్ట్ ఫలితాన్ని సవాల్ చేస్తూ డీఎంకేకు చెందిన ఎస్.ఇనిగో ఇరుదయరాజ్ మరో పిటిషన్‌ను దాఖలు చేశారు. విజయ్ ఎన్నికల ప్రచారంలో చిన్నారులను భావోద్వేగపూరితంగా ఉద్దేశించి, వారి ద్వారా కుటుంబ సభ్యుల ఓట్లను ప్రభావితం చేసేలా ప్రసంగించారని ఆరోపించారు. ఇది ఎన్నికల ప్రచారంలో చిన్నారులను వినియోగించరాదన్న ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధమని పేర్కొన్నారు. సాక్ష్యంగా చెన్నైలోని వైఎంసీఏ మైదానంలో ఏప్రిల్ 21న విజయ్ ప్రచార ప్రసంగానికి సంబంధించిన వీడియోలను సమర్పించారు. అదేవిధంగా ప్రచార గీతాల రూపకల్పనకు సంబంధించిన ఖర్చులను ఎన్నికల వ్యయాల్లో చూపలేదని, ఆస్తుల అఫిడవిట్‌లో ఆదాయపు పన్ను బకాయిల వివరాల్లోనూ వ్యత్యాసాలున్నాయని పిటిషనర్లు ఆరోపించారు. అలాగే ఏప్రిల్ 19న సెయింట్ ఆంటోనీ చర్చిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారన్న అంశాన్నీ ప్రస్తావించారు. మరోవైపు.. విల్లివాక్కం ఎమ్మెల్యే, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి ఆధవ్ అర్జున్ ఎన్నికల విజయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పైనా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే తిరువణ్ణామలై ఎమ్మెల్యే ఈవీ.వేలు, టీవీకేలో చేరిన మాజీ డీఎంకే ఎమ్మెల్యే ఎస్.జయకుమార్, కాంగ్రెస్ ఎమ్మెల్యే తరగై కుత్‌బర్ట్ ఎన్నికల విజయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా న్యాయస్థానం వారికి నోటీసులు పంపింది. కొందరు ప్రతివాదులు జులై 21లోపు తమ సమాధానాల్ని తెలపాలని ఆదేశించింది.

# ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం 'టైమ్ వేస్ట్': డొనాల్డ్ ట్రంప్

అంకారా, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్‌తో కుదుర్చుకున్న తాత్కాలిక అవగాహన ఒప్పందం కథ ముగిసి పోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. ప్రస్తుతానికి చర్చలు కొనసాగించడానికి మాత్రం అనుమతిస్తానని ఆయన పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు పాల్పడిందన్న ఆరోపణలతో.. ఇరాన్‌కు చెందిన రేవు పట్టణాలైన బందర్ అబ్బాస్, సిరిక్, అలాగే కెస్మ్ ద్వీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా భారీ వైమానిక దాడులు జరిపిన కొద్ది గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు.. ఇరాన్ చమురు విక్రయాలకు సంబంధించి గతంలో ఇచ్చిన మినహాయింపు లైసెన్స్‌ను కూడా వాషింగ్టన్ రద్దు చేసింది. దీనికి ప్రతిచర్యగా బహ్రెయిన్, కువైట్‌లలోని అమెరికా లక్ష్యాలపై ఇరాన్ ఎదురుదాడులకు దిగింది.

### ట్రంప్ ఏమన్నారంటే?

టర్కీ రాజధాని అంకారాలో జరుగుతున్న రెండు రోజుల నాటో(నీూఆూ) సదస్సు సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. కాల్పుల విరమణ స్థితిపై స్పందిస్తూ.. 'నా దృష్టిలో అయితే అంతా అయిపోయింది. ఇకపై వారితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవాలని నేను అనుకోవడం లేదు. వారితో చర్చలు జరపడం కాలయాపన మాత్రమే. వారు నీచులు. నీచులు అంటే ఏంటో మీకు తెలుసా? మానసిక రోగులు. వారిని నడిపించే నాయకులు కూడా మానసిక రోగులే. వారు అత్యంత క్రూరులు, హింసాత్మక ప్రవృత్తి గలవారు. వారి చేతికి గనుక అణ్వాయుధం చిక్కితే, వారు కచ్చితంగా దానిని వాడేస్తారు. అందుకే నా పరంగా ఈ ఒప్పందం ముగిసిపోయింది' అని ట్రంప్ అన్నారు. అమెరికా ప్రతినిధులు ఇరాన్‌తో చర్చలు కొనసాగించవచ్చని, అయితే దానివల్ల ఎలాంటి ఫలితం ఉంటుందనే దానిపై తనకు నమ్మకం లేదన్నారు. 'వారు మాట్లాడుకుంటే మాట్లాడుకోవచ్చు, కానీ వారు తమ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని నేను భావిస్తున్నాను' అని ట్రంప్ స్పష్టం చేశారు.

# కుండపోత వర్షాలు.. పుణేలో కూలిన మూడు అంతస్తుల భవనం..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

మహారాష్ట్రను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. పలు జిల్లాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పుణేలో కూడా భారీ వర్షాల కారణంగా ఓ మూడు అంతస్తుల భవనం కుప్పకూలి తీవ్ర కలకలం రేపింది. మోషి ప్రాంతంలోని పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ (గ్రాజవీజ) వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లోని మూడు అంతస్తుల కార్యాలయ భవనం ఒక్కసారిగా నేలమట్టమైంది. అధికారుల సమాచారం ప్రకారం, భవనం కూలిన సమయంలో అందులో ఉన్న 15 నుంచి 16 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని ఉండే అవకాశం ఉంది. మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న పీసీఎంసీ అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాలింపు, సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను కూడా రంగంలోకి దించారు.



# 'కొత్త కేటాయింపు కాదు'.. తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్(వీవీదీ=) యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రేపు (గురువారం) తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రేపు ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.



# ఆ ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం.. సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ(చీణూూ) సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోయాయని, దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు.

### అబద్ధాల్లో రేవంత్‌ను మించినవారు లేరు..

కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్ధానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్ధాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్ధాలు చెప్పారని.. అనుమతులుంటే తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ.2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు.

### సీఎం రేవంత్‌కు సవాల్

'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

# బద్రీనాథ్ విరాళాల చోరీ వివాదం.. ఆలయ సిబ్బందిపై వేటు..

ఇంటర్‌నెట్ డెస్క్:

బద్రీనాథ్ ఆలయ విరాళాల అవకతవకలపై దర్యాప్తు చేయడానికి శ్రీ బద్రీనాథ్ – కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) నలుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచే ఈ కమిటీ దర్యాప్తును మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీ బద్రీనాథ్ – కేదార్‌నాథ్ టెంపులు కమిటీ ఓ సిబ్బందిపై వేటు వేసింది. విరాళాలు చోరీ చేశాడన్న ఆరోపణల కారణంగా అతడిని విధుల నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై బీకేటీసీ చైర్మన్ హేమంత్ ద్వివేది స్పందిస్తూ.. 'ప్రైవేట్ సెక్రటరీగా పని చేసే ప్రమోద్ నౌతియాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశాం. ప్రాథమిక దర్యాప్తులో విరాళాల విషయంలో అతడు అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది' అని పేర్కొన్నారు. ఇక, సస్పెండ్ అయిన ప్రమోద్ నౌతియాల్‌పై మంగళవారం రాత్రి బద్రీనాథ్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ ఎఫ్ఐఆర్ నమోదైంది. అతనిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 306, 316(5) కింద కేసులు నమోదు అయ్యాయి.

### శరావేగంగా గవర్నమెంట్ కమిటీ దర్యాప్తు..

ఆలయ విరాళాల వివాదంపై మరో వైపు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఆదేశాల మేరకు ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటైంది. ఈ హై-లెవల్ కమిటీకి గర్వాల్ డివిజనల్ కమిషనర్ ఆనంద్ స్వరూప్ నాయకత్వం వహిస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ తివారీ, మెడికల్ హెల్త్ సర్వీసెస్ ఫైనాన్స్ డైరెక్టర్ జగత్ సింగ్ చౌహాన్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. బద్రీనాథ్ ఆలయ విరాళాలు, కానుకల లెక్కింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఈ కమిటీని ఆదేశించారు.

# రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్





**నల్లగొండ,జులై 8 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల చిల్లర విక్రయ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లను ఒకేచోట నాణ్యమైన రూపంలో అందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంటు సమన్వయకర్త ఎంఏ సిరాజ్ ఖాన్, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు డా. దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము...!!

ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి, రైతు, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత నాయకుడు శ్రీ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలు, సంక్షేమ పాలన భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం..!!
డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి ఇవే నాఘన నివాళులు..!!
శ్రీమతి కొండా సురేఖగారు






అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు




# కేశవాపురంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు శంకుస్థాపన..

రాయపర్తి మండలం కేశవాపురం గ్రామంలో మహిళల సాధికారతకు మరో ముందడుగుగా





నూతన మహిళా సమైక్య భవన నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడేలా రూ.10 లక్షల వ్యయంతో ఈ మహిళా సమైక్య భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.మహిళలకు అవసరమైన అన్ని వసతులతో ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, వారి అభివృద్ధికి ఇది ఒక కేంద్రంగా మారేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల అధ్యక్షులు హమ్య నాయక్, ఈదులకంటి రవీందర్ రెడ్డి,-షావీజ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుంజే సుధాకర్, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జోహార్లు రాజన్న




నమస్తే అక్కా, నమస్తే చెల్లి..." అంటూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు.
రైతు పక్షపాతిగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదల ప్రాణాలు నిలబెట్టిన 'ఆరోగ్యశ్రీ', 108 నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన 'ఫీజు రీయింబర్స్ మెంట్', బీడు భూములకు ప్రాణం పోసిన 'జలయజ్ఞం'.. ఇలా ఆయన వేసిన ప్రతి అడుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే..
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన 'ఇందిరమ్మ రాజ్యాన్ని' పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన స్ఫూర్తిదాయకం.
జోహార్ వైఎస్సార్..????
మీ
సిలివేరు అనిల్లి
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు




కాళేశ్వరం పేరుతో ప్రజాధనాన్ని వృథా చేసి, ఇప్పుడు ప్రజలను మళ్లీ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరు అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హెచ్. ఆర్. మోహన్ పేర్కొన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణకు శాశ్వత జలవనరుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను విస్మరించి, అవినీతి, కమీషన్లు, నిర్లక్ష్యానికి వేదికగా మార్చడం వల్ల రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని ఆయన విమర్శించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టు నాణ్యతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తడం, బ్యారేజీల భద్రతపై ఆందోళనలు వ్యక్తం కావడం బీఆర్ఎస్ పాలన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.
అధికారంలో ఉన్నప్పుడు జరిగిన లోపాలకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రజల సానుభూతి పొందేందుకు కపట రాజకీయాలు చేయడం ప్రజలను మోసం చేసే మరో




ప్రయత్నమేనని హెచ్. ఆర్. మోహన్ పేర్కొన్నారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రాజెక్టు దెబ్బతిన్న తర్వాత కూడా బాధ్యత స్వీకరించకుండా రాజకీయ నాటకాలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు.
తెలంగాణ ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకున్నారని, ప్రజాధనాన్ని కాపాడే పాలనకే మద్దతు ఇస్తారని, గతంలో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలను ఇకపై ప్రజలు నమ్మబోరని ఆయన స్పష్టం చేశారు.

# సంక్షేమ పాలనకు దిశానిర్దేశం చేసిన మహానేత వైఎస్సార్: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,జులై 8 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సంక్షేమాన్ని పాలనకు కేంద్రబిందువుగా చేసిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని రాష్ట్ర రహదారులు, భవనాలు, చలనచిత్ర శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కొత్త దిశను చూపిన నాయకుడిగా వైఎస్సార్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు.



వైఎస్సార్ అమలు చేసిన రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలు కోట్లాది కుటుంబాల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని మంత్రి తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులకు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ పక్కా ఇళ్ల నిర్మాణం, పావలా వడ్డీ రుణాలు, 108, 104 అత్యవసర అంబులెన్స్ సేవలు వంటి పథకాలు ఆయన దూరదృష్టికి, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. సంక్షేమాన్ని పాలనకు మూలసూత్రంగా తీసుకుని ప్రతి వర్గం అభివృద్ధికి కృషి చేసిన వైఎస్సార్ సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఆయనకు ఉన్న స్థానం ఎప్పటికీ చెరగదని అన్నారు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వైఎస్సార్ ఆశయాల సాధనే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు: గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గోదావరి జలాల సాధన, మూసీ పరిరక్షణ వంటి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నాయకుడిగా ఆయనను స్మరించారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కొమ్మిడి నర్సింహారెడ్డి తుదిశ్వాస వరకు నీతి, నిజాయితీలతో కూడిన ప్రజా జీవితం గడిపారని కొనియాడారు. భూదాన ఉద్యమానికి 300 ఎకరాల భూమిని దానం చేసి మానవతా దృక్పథాన్ని చాటిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. 1978, 1983లో భువనగిరి నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు శాసనసభకు ఎన్నికై ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు.



నిరాడంబర జీవనశైలిని అవలంబిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన నేటి తరానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు కొమ్మిడి నర్సింహారెడ్డి ఎంతో సన్నిహితులని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, కొమ్మిడి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



హైదరాబాదులోని బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లిదేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులుచెల్లించి అనంతరం నిర్వహించిన
శ్రీ ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం 2026 సమన్వయ సమావేశంలో పాల్గొన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి కొండా సురేఖ గారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రభుత్వ విద్య వికసించేనా?



విద్య సామాన్యుడికి ఒక ఆశయం, బతుకు బాగు చేసే ఒక సాధనం. మధ్య తరగతికి ఒక ఆకాంక్ష, అందీఅందని ద్రాక్ష. ధనవంతులకు మరింత ధనం సంపాదించడానికి ఉపయోగపడే ఆయుధం. ప్రభుత్వ రంగంలో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధిస్తుంటే విద్యార్థులు ఎంతో శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగేవారు. ప్రైవేటు రంగంలో అతికొద్ది పాఠశాలలు సేవాభావంతో పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దేవి. కొద్దిమంది విద్యాభిమానులు లాభాపేక్ష లేకుండా ప్రైవేటు పాఠశాలలను నడపగా అతికొద్ది మొత్తంలో ఫీజు వసూలు చేస్తూ క్రైస్తవ మిషనరీ సంస్థలు పాఠశాలలను మంచి ప్రమాణాలతో నడిపాయి. ఇది 1990 వరకు పరిస్థితి. కాలక్రమేణా ప్రైవేటు పాఠశాలల సంఖ్య పెరిగింది. ఇంకా కార్పొరేట్ సంస్థలు పెద్ద సంఖ్యలో ఒకేసారి అనేక ప్రదేశాలలో పాఠశాలలు తెరిచి విద్యను వ్యాపారమయం చేశాయి. అదే క్రమంలో ప్రభుత్వం నెమ్మదిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించకపోవడం కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించడం చేస్తూ విద్యకు చాలా తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేయడంతో అవి తమ ప్రభను కోల్పోయాయి. ప్రభుత్వం నెమ్మదిగా తన బాధ్యత నుండి దూరం పోయింది. ప్రభుత్వ పాఠశాలల భవనాలు కూడా శిథిలావస్థకు చేరుకోగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పెద్దపెద్ద భవనాల్లో నడుస్తుంటే తల్లిదండ్రుల ఆలోచనల్లో కూడా మార్పు వచ్చింది. విద్య క్రమంగా ప్రైవేట్ కార్పొరేట్ చేతుల్లోకి పోయింది. దానికి తోడు ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలు ఆంగ్ల మాధ్యమంలో నడుస్తుంటే ప్రభుత్వ బడులను తెలుగు మీడియంలోనే బోధన కొనసాగించడం అవి వెనుకబడి పోవడానికి మరో కారణమైంది. మౌలిక వసతుల కల్పన ముఖ్యంగా భవనాలు, మంచినీరు, టాయిలెట్స్ లేకపోవడం ఇవన్నీ కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలు లాగా ప్రభుత్వ స్కూళ్లకు నెమ్మదిగా మరణ శాసనం రాశాయి. ఈ మధ్య వచ్చిన ఆకునూరి మురళి కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 30 రకాల బడులు నడుస్తున్నాయి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, మున్సిపల్, గిరిజన వికాస కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్, పబ్లిక్ స్కూల్ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనూ కస్తూర్బా పాఠశాలలు కేంద్రీయ నవోదయ పాఠశాలలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనూ నడవడం గమనార్హం. ఇక ప్రైవేట్ కార్పొరేట్ రంగాలలో టెక్నో, ఈ–టెక్నో, ఒలింపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్, డిజిటల్, పబ్లిక్ స్కూల్స్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, గ్రామర్ స్కూల్స్ వంటి రకరకాల ఆకర్షణీయమైన పేర్లతో పాఠశాలను నడిపిస్తూ తల్లిదండ్రులను, వారిపిల్లలను ఆకర్షిస్తున్నాయి. ఇన్ని రకాల పాఠశాలల్లోనూ కేవలం ఎస్‌సిఇఆర్‌టి, సిబిఎస్‌ఇ, ఐసిఎస్‌ఇ, ఐబి సిలబస్ మాత్రమే బోధిస్తారు. రంగాలలోని పాఠశాలలు శరవేగంతో దూసుకొని దోచుకుంటూ పోతుంటే ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ ఆంగ్ల మాధ్యమం అమలు చేయడానికి సంకోచిస్తున్నది. కనీసం ఆరవ తరగతి నుండైనా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టవచ్చు. అదే విధంగా కంప్యూటర్ స్కిల్స్ డిజిటల్ లిటరసీ వంటి నైపుణ్యాలు నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేదంటే వారు రానున్న కాలంలో ఇతరులతో పోటీ పడలేరు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని వెయ్యికి పైగా గురుకులాలలో ఆంగ్ల మాధ్యమంలోనే బోధన జరుగుతున్నది. కంప్యూటర్ విద్య కూడా నేర్పుతున్నారు. కానీ వాటిలో కేవలం ఐదు లక్షల మందికి మాత్రమే విద్య అందుబాటులో ఉన్నది. పైగా నేటి ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేయడంతో వాటికి భవనాలు లేక ఆహార నాణ్యత కొరవడి, ఎలుక కాట్లు, పాము కాట్లతో విద్యార్థుల మరణాలతో వాటి పేరు ప్రతిష్టలు దిగజారాయి. ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి మంజూరు చేసి రెండు వందల రూపాయలు కోట్లతో నిర్మాణాలు చేపట్టింది ఆ ప్రాజెక్టు పూర్తయి అది విద్యార్థులకు అందుబాటులోనికి వచ్చేనో రాదో ఎవరికీ తెలియదు. ఒకవేళ మళ్లీ ప్రభుత్వాలు మారితే వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే. మరోపక్క ఆకునూరి వారి సిఫార్సుల ప్రకారం మండలానికి మూడు లేదా నాలుగు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఒక వంద స్కూళ్లకు శ్రీకారం చుట్టింది. వాటి నిర్మాణం పూర్తయి అవి ఎప్పటికీ ఉపయోగంలోనికి వచ్చేను? ప్రతి స్కూల్ 1500 మందికి నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాటుగా కంప్యూటర్ నైపుణ్యాలు, క్రీడలకు ప్రాధాన్యత ఇంకా రవాణా సౌకర్యం కూడా కల్పించే ఆలోచనతో ఉన్నది ఈ ప్రభుత్వం. దీని పర్యవసానంగా సమీపంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేయబోతున్నారు. పాటే ప్రాణంగా బతికిన ప్రజల మనిషి మొత్తంగా 23 వేల పాఠశాలలకు మరణశాసనం రాస్తున్నది ఈ ప్రభుత్వం. కొన్ని వేల ఉపాధ్యాయ పోస్టులకు కూడా గ్రహణం పట్టనున్నది. ఇవన్నీ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేవేనా? రాష్ట్రంలోని పాఠశాలలన్నింటికీ ఒక 1000 కోట్లు కేటాయిస్తే ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయి. తల్లిదండ్రులకు మళ్ళీ ప్రభుత్వ విద్యపై విశ్వాసం కలుగుతుంది. కానీ ప్రభుత్వానికి ఇంటిగ్రేటెడ్ గురుకులాలు, పబ్లిక్ స్కూళ్లపై ఉన్న శ్రద్ధ మిగిలిన బడులపై లేకపోవడం శోచనీయం. అందుబాటులో ఉన్న బడులను మూసివేస్తానంటున్నది ప్రభుత్వం. ఆమడ దూరంలో ఉన్న పాఠశాలకు రవాణా సౌకర్యం కల్పిస్తాం, మీ పిల్లలు అక్కడే చదవాలనడం కొఠారి కమిషన్ సిఫార్సులకు విద్యాహక్కు చట్టానికి పూర్తిగా విరుద్ధం. పబ్లిక్ స్కూల్స్ కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం వేలకోట్ల రూపాయల భవనాలు కట్టి చివరికి వాటిని ఏ కార్పొరేట్ సంస్థకు అప్పగించుతారోనన్న భయాందోళనలు విద్యాభిమానుల్లో తల్లిదండ్రుల్లో బలంగా ఉన్నాయి.

# ఫుడ్ డెలివరీ సంస్థలపై హోటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హోటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హౌటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హౌటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హోటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హోటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హోటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30–35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హోటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హోటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హోటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హోటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హౌటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

**ధరలు తగ్గిస్తున్నాం**

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హోటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

**ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది**

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హోటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హోటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హోటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

**అమరావతి :**

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

ప్రారంభం




**న్యూఢిల్లీ :**

ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్దరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

# రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# ప్రతి ఇంటా నిఘా.. నేరాలకు చెక్

28వ డివిజన్‌లో 26 సీసీటీవీ కెమెరాల ప్రారంభం





**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక భూమిక పోషిస్తున్నాయని నల్గొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. రాజశేఖర్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పిలుపు మేరకు, డీఎస్పీ కె. శివరామ్‌రెడ్డి పర్యవేక్షణలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 28వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన 26 సీసీటీవీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగతనాలు, గొలుసు లాక్కెళ్లే ఘటనలు, ఇతర నేరాల నియంత్రణలో నిఘా కెమెరాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. నేరం జరిగిన వెంటనే నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు సీసీటీవీ దృశ్యాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయని చెప్పారు. అందుకే ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో, ప్రతి వార్డులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ నివాసం వద్ద నాణ్యమైన నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని సూచించారు. సీసీటీవీలు కేవలం ఆస్తులను మాత్రమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడే నిశ్శబ్ద కాపలాదారులని పేర్కొంటూ, ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు సైదులు, వెంకట్‌నారాయణ, లచ్చిరెడ్డి, ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్ దేవుని వెంకన్న, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దావఖానలో 24 గంటలు వైద్య సేవలు




**నేరేడుచర్ల :-జులై, 8అన్వేషనేత్రం**

నేరేడుచర్ల పిహెచ్ సీలో సాధారణ ప్రసవం 3.5 కిలోల మగ బిడ్డనుకు జన్మించిన సుజాత పాలకవీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిన సుజాత భర్త సైదా నాయక్ రెండో కాన్పు పురిటి నొప్పులతో బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు విధుల్లో ఉన్న నర్సింగ్ ఆఫీసర్స్ ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆఫీసర్ ఉదయశ్రీ పరిస్థితిని వెంటనే వైద్యాధికారి డాక్టర్ పున్నమి నాగిని కి తెలియజేశారు సమాచారం అందుకున్న వెంటనే డాక్టర్ పున్నమి నాగిని ఆసుపత్రికి చేరుకొని గర్భిణీకి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు రాత్రి 1.5 గంటలకు సాధారణ ప్రసవం తర్వాత 3.5 కిలోల బరువు ఉన్న ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చింది ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని వైద్య అధికారి తెలిపారు అర్ధరాత్రి సమయంలోను అందుబాటులోకి వచ్చి విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ పున్నమి నాగిని నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ తో -హెచ్‌వీ నాగేంద్రమ్మ ఆశా కార్యకర్త సునీత పాటు వైద్య సిబ్బంది సేవలను స్థానికులు కుటుంబ సభ్యులు అభినందించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు అందుబాటులో ఉన్నాయని వైద్య సిబ్బంది తెలిపారు.

# రంగుల భాషా కు ఘన నివాళి

నివాళులర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల:- జులై 8 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టడానికి చెందిన ప్రముఖ కార్మిక నాయకుడు రంగుల భాష కు పట్టణంలోని వివిధ వర్గాల ప్రముఖులు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ .... ఈ ప్రాంతంలో కార్మిక నాయకుడిగా తన వర్గ ప్రయోజనాల కోసం విశేష కృషి చేశాడని ముఖ్యంగా పెయింటింగ్ వర్కర్స్ కోసం వారి హక్కుల కోసం జరిగిన పోరాటంలో ముందు ఉండేవారని కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత భాషా ది అని, వాటిని సాధించడంలో కూడా ఆయన పాత్ర ఉన్నదని ఒక మంచి రైతుగా కార్మికుడిగా సామాజిక బాధ్యత గుర్తించిన వ్యక్తిగా మరపురాని పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేసుకున్నారు దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనమేమి ఇచ్చాము అనే సిద్ధాంతంతో జీవించాడని ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు జీవిత భద్రత కల్పించిన నాడు పని భద్రత కల్పించిన నాడు అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించిన నాడు మాత్రమే ఆయనకు ఆత్మశాంతి లభిస్తుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ ఉద్యమించడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు నివాళులర్పించిన వారిలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, ఎర్రమళ్ళ శ్రీను అంబటి బిక్షం మంగ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 జోనల్ స్థాయి ఎంపిక పోటీలు నిర్వహణ





**నల్లగొండ,జులై 8 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో పాల్గొనేందుకు యాదాద్రి జోన్--ఎ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి ఎంపిక పోటీలు నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. శాస్త్రీయ దర్యాప్తు సహాయక పద్ధతులు, యాంటీ సబోటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్‌నెస్, డాగ్ స్క్వాడ్, ఫోటో, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించారు. ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు జోనల్ ట్రయల్స్‌లో పాల్గొననున్నారు. ఈ పోటీలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీస్ డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే ఉత్తమ వేదికలని అన్నారు. శాస్త్రీయ దర్యాప్తు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భద్రతా తనిఖీలు, కంప్యూటర్ ఆధారిత పోలీసింగ్ వంటి అంశాల్లో సిబ్బందికి ప్రాయోగిక అనుభవాన్ని ఈ పోటీలు అందిస్తాయని తెలిపారు. ఇలాంటి పోటీలు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యం, సమస్యలను వేగంగా విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాల పోలీసు సిబ్బందితో అనుభవాలను పంచుకోవడం ద్వారా ఉత్తమ విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. యాదాద్రి జోన్ నుంచి ఎంపికైన అధికారులు, సిబ్బంది రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాసులు, నరసింహాచారి, ఆర్‌ఐలు సంతోష్, శ్రీను, హరిబాబు, నరసింహ, సూరపు నాయుడు, పోలీస్ ప్రెసిడెంట్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.


# కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు




**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభలను ఈ నెల 19న గుర్రంపోడ్‌లో నిర్వహిస్తున్నట్లు, వాటిని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం 107 ఏళ్లుగా నిరంతర పోరాటాలు సాగిస్తున్న అతిపెద్ద కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా బలహీనపరుస్తోందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక నియమావళు లుగా మార్చి, కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఒప్పంద, బయటి సేవల విధానంలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, కనీస వేతనాల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 19న జరిగే జిల్లా మహాసభలకు అన్ని రంగాల కార్మికులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేఎస్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు విశ్వనాథుల లెనిన్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎం. నందం, సహాయ కార్యదర్శి ఎండీ జానీ, పెద్ది నాగరాజు, బాసాని వెంకటయ్య, పూల చంద్రమౌళి, సైదులు వెంకటయ్య, సత్తయ్య, యాదయ్య, శంకరయ్య, నారాయణ, చంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల నమోదుకు గడువు ఆగస్టు 30 వరకు పెంచాలి: సీపీఐ(ఎం)

గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి



**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు (ఎన్యూమరేషన్) ప్రక్రియ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో జాప్యం, గందరగోళం మధ్య సాగుతోందని వారు పేర్కొన్నారు. ఇప్పటికీ అన్ని గ్రామాల్లో నమోదు దరఖాస్తులు పూర్తిస్థాయిలో ప్రజలకు అందలేదన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు స్వగ్రామాలకు చేరుకుని దరఖాస్తులు తీసుకోవడానికి సమయం పడుతోందని తెలిపారు.
అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టంగా మారిందన్నారు. దాదాపు 30 శాతం మందికి ఇంకా నమోదు దరఖాస్తులు అందలేదని పేర్కొన్నారు.ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడంతో దరఖాస్తులు నింపే విషయంలో అనేక సందేహాలు, అపోహలు నెలకొన్నాయని తెలిపారు. ప్రజల సందేహాలను నివృత్తి చేసే విషయంలో కూడా క్షేత్రస్థాయిలో అవగాహన లోపం ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు తమ వివరాలను నమోదు చేసి బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) అందజేయడానికి మరింత సమయం అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అపోహలను తొలగించడంతో పాటు ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గడువును మరో నెల రోజుల పాటు, అంటే ఆగస్టు 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, ఖమ్మంపాటి కోటేష్, పులిజాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిత్తాశయ రాళ్లను తేలిగ్గా తీసుకోవద్దు


చికిత్స ఆలస్యమైతే తీవ్రమైన సమస్యలు: డా. శ్రీమన్నారాయణ


**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

పిత్తాశయ రాళ్ల సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన శస్త్రచికిత్స జీర్ణకోశ నిపుణుడు డా. శ్రీమన్నారాయణ తెలిపారు.నల్గొండలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో పిత్తాశయ రాళ్ల సమస్య 40 ఏళ్లు దాటిన వారు, అధిక బరువు ఉన్నవారు, పలుమార్లు గర్భం దాల్చిన మహిళల్లో ఎక్కువగా కనిపించేదని తెలిపారు. ప్రస్తుతం పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారిలోనూ ఈ సమస్యను గుర్తిస్తున్నామని చెప్పారు.పిల్లల్లో జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, కొన్ని రక్త సంబంధిత వ్యాధులు పిత్తాశయ రాళ్లకు కారణమవుతున్నాయని వివరించారు. పెద్దల్లో బయట ఆహారం ఎక్కువగా తీసుకోవడం, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒకేసారి ఎక్కువగా భోజనం చేయడం, ప్రసవం తర్వాత శరీరంలో జరిగే మార్పులు వంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.గ్యాస్ సమస్య, కడుపునొప్పి, ముఖ్యంగా కుడివైపు పై పొత్తికడుపులో నొప్పి, వెన్నునొప్పి, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికిత్స ఆలస్యం చేస్తే కామెర్లు, జ్వరం, క్లోమగ్రంథి వాపు, రక్తంలో ఇన్ఫెక్షన్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.పిత్తాశయ రాళ్లకు శాశ్వత పరిష్కారం శస్త్రచికిత్స మాత్రమేనని తెలిపారు. రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సూచన మేరకు సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమమన్నారు. ఈ ప్రక్రియలో రాళ్లతో పాటు మొత్తం పిత్తాశయాన్ని తొలగిస్తారని వివరించారు.ప్రస్తుతం అధునాతన పద్ధతుల్లో చిన్న కోతల ద్వారా చేసే శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, రోబోటిక్ విధానంలో తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరగా




కోలుకోవడం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం నెల రోజుల పాటు వేయించిన పదార్థాలు, అధిక నూనె కలిగిన ఆహారాన్ని తగ్గించి, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు.పిత్తాశయ రాళ్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా అరుదని, అయితే సమస్యను దీర్ఘకాలం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స పొందడం ద్వారా అనేక ఇబ్బందులను నివారించవచ్చని డా. శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.






ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేదల పక్షపాతి... స్వర్గీయ శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి
జయంతి సందర్భంగా అ మహానేతకు ఘన నివాళి

# ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు..

### మరపురాని మహానేత డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జులై 8 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు, జననేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కుర్రం రవి మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు చేపట్టి, సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని వాటినే సంక్షేమ పథకాలుగా మలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు,ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో కోట్లాది మంది ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు మహానేత భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమూరి రాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సారంపల్లి రాంరెడ్డి, బోనగిరి శివ సైదులు,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహపాషా,మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మణుగూరు ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ పొడుతూరి రవి, సర్పంచ్ లు కలబోయినా మాధవరావు, కారం పూజిత, ఉపసర్పంచ్ లు గాండ్ల సురేష్, మధుకిరణ్ వార్డ్ సభ్యులు కొలపిన్ని మానస మాజీ శివాలయం గుడి ఛైర్మెన్ కూచుపూడి బాబు సీనియర్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు

### అంబులెన్స్ యజమానులు డ్రైవర్లను హెచ్చరించిన ఎం వి ఐ వెంకట పుల్లయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,భద్రాచలం జూలై 8 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అంబులెన్స్ యజమానులు డ్రైవర్లకు సమావేశం నిర్వహించి, రోగుల నుండి అధిక ఛార్జీలు వసూలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది.అనంతరం అంబులెన్సులపై ప్రత్యేక



తనిఖీలు నిర్వహించి, వాహనాల డాక్యుమెంట్లు, ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవీఐ వెంకటాపుల్లయ్య , ఏఎంవీఐ ఫారక్, రాజశేఖరరెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### ఎస్టీ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానించిన విద్యుత్ శాఖ అధికారీ డి ఈ జీవన్ కుమార్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మణుగూరు, జూలై 8(అన్వేషనేత్రం):**

కొత్తగూడెం జిల్లా మణుగూరు తెలంగాణ శాసనసభ ఎస్టీ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్, ఏడీఈ ఉమామహేశ్వరరావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అధికారులు కొనియాడారు. అనంతరం ఇటీవల భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జానంపేట కొత్తూరు కాలనీకి చెందిన బిజ్జా రాజిత కుటుంబానికి, కరకగూడెం మండలం భట్టుపల్లికి చెందిన బిలపాటి నరేందర్ కుటుంబానికి, మణుగూరు మండలం కాలీమాత ఏరియాకు చెందిన తిగుళ్ల ఉపేందర్ కుటుంబానికి, శివలింగాపురానికి చెందిన బేతం రత్నం కుటుంబానికి చెక్కులను అందజేసి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం సానుభూతి వ్యక్తం చేస్తోందని, బాధిత కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డీఈ జీవన్ కుమార్, ఏడి ఉమామహేశ్వరరావు, సబ్ ఇంజనీర్లు వై శివకుమార్, లారెన్స్, ఎస్ ఎల్ ఐ జి. సర్వేశ్వరరావు, ఎల్ ఐ ఎం మధుసూదన్ రావు, లైన్మెన్ లో జూనియర్ లైన్మెన్లు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం ఆగదు: కృష్ణారెడ్డి

**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ ఏర్పాటు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే సంఘం లక్ష్యమని అన్నారు. జర్నలిస్టులకు సొంత గృహాల ఏర్పాటు, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం వంటి డిమాండ్ల సాధన కోసం ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడాల మహేందర్‌రెడ్డి, దృశ్య మాధ్యమాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజ్ఞాపురం శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి భాశెట్టి శ్రీనివాస్ సమక్షంలో నార్కట్‌పల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దేవరశెట్టి నారాయణ,




మండల అధ్యక్షుడిగా పసునూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా బండారు రాంబాబు, మంద శివ (చంటి), ప్రధాన కార్యదర్శిగా తిరుమల్, సహాయ కార్యదర్శులుగా దుబ్బాక నరేష్, బండారు చందు, కోశాధికారిగా సోమ వెంకటరెడ్డి, నిర్వహణ కార్యదర్శిగా రాధారావు రమేష్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ప్రజ్ఞాపురం కృష్ణ, సిరిశెట్టి సంతోష్, సురిగి కృష్ణ, కన్నెబోయిన నర్సింహలను ఎంపిక చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు.



# హుజూర్‌నగర్‌లో ఘనంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు





**హుజూర్ నగర్ : ప్రతినిధి:- జులై 8 అన్వేషనేత్రం**


?తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా హృదయ విజేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి (వైఎస్సార్) 77వ జయంతి వేడుకలు నేడు హుజూర్‌నగర్ పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ?హుజూర్‌నగర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గెల్లి రవి మరియు ముఖ్య నాయకులు శివరామ్ యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి (చిత్రపటానికి) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'జోహార్ వైఎస్సార్' అంటూ నాయకులు, అభిమానులు చేసిన నినాదాలతో హుజూర్‌నగర్ పట్టణ కేంద్రం మార్మోగింది. ? ?ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు గెల్లి రవి మరియు నాయకులు శివరామ్ యాదవ్ మాట్లాడుతూ... ?"రైతు బాంధవుడు, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి విప్లవాత్మక పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో కూడా ఆయన హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన కోసమే మనమంతా కలిసికట్టుగా పని చేయాలి." అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు కౌన్సిలర్లు వివిధ ప్రజాప్రతినిధులు నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల కోసం మహిళా సమాఖ్య నిరంతర పోరాటం

**హుజూర్ నగర్ :-ప్రతినిధి:- జులై 8 అన్వేషనేత్రం**

దేశంలో మహిళల హక్కుల కోసం జాతీయ మహిళా సమాఖ్య నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ అన్నారు. బుధవారం స్థానిక జంగిడి సెంటర్లు జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కమిటీని ఎన్ను కున్నారు.పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా చింతకుంట్ల విజయ, సుందరి పద్మ,పట్టణ అధ్యక్షురాలుగా సింగినం పుల్లమ్మ ఉపాధ్యక్షురాలుగా కుమ్మరికుంట్ల లత,ప్రధాన కార్యదర్శిగా యల్లావుల ఉమా కోశాధికారిగా అమర బోయిన వీరమ్మ,కార్యవర్గ సభ్యులుగా
సోమగాని వెంకటమ్మ,సింగినం కోటమ్మ
ఎస్ కే ఫాతిమా,బంటు లింగమ్మ
పచ్చిపాల నరసమ్మ,పేరం మంగమ్మ
సయ్యద్ జానీబేగం,జనిగ కృష్ణవేణి
ఎస్ కె మహబూబిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమానత్వం సాధించేంతవరకు మహిళా సమాఖ్య ఉద్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,కౌన్సిలర్, నాయకులు చేన్నగాని సైదులు,ఇందిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## రైతు బాంధవుడు -- ప్రజాసంక్షేమ సారథి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మహానేత స్మృతికి ఘన నివాళులు:చింతల నిర్మల రెడ్డి, వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్, తెలంగాణ.




**హైదరాబాద్,జూలై 8:**

రైతు సంక్షేమాన్ని తన పాలనకు కేంద్రబిందువుగా నిలిపి, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన సాగించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పేదల అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, సామాజిక న్యాయం కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, సేవనే పరమావధిగా భావించిన మహోన్నత నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల పట్ల ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం, సేవా తపన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆ మహానేత ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.రైతు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన పవిత్ర స్మృతికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి వినమ్ర నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి ప్రెస్ మీట్

### బీఆర్ఎస్ నేత హరీష్ రావుకు కౌంటర్ ఇచ్చిన వేముల వీరేశం గారు

ప్రధాన అంశాలు:
కాళేశ్వరం ప్రాజెక్టుపై:
కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి గారు శాస్త్రీయంగా, ప్రాక్టికల్ గా వివరించారు. “కాళేశ్వరం అనే మాయ ప్రాజెక్టును బీఆర్ఎస్ నిర్మించింది” అని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టులో కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు ఉన్నాయని తేలింది. నిర్మించిన చోట భూమిలోనే లోపం ఉంది, నాణ్యత లేదని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ గుర్తించింది. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాళేశ్వరం పిల్లర్ కూలిపోతే ఎందుకు రిపేర్ చేయలేదు? ముఖ్యమంత్రి అసెంబ్లీలో చర్చిద్దాం అంటే ఎందుకు రావడం లేదు? సమాధానం చెప్పాలి. హరీష్ రావుపై:

ఇరిగేషన్ మంత్రిగా హరీష్ రావు పనికి రారని కేసీఆర్ గారే పక్కన పెట్టారు. హరీష్ రావు మాట్లాడేది అంతా అబద్ధాలే. ఆయన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కూడా లోపం ఉంది. డొంక తిరుగుడు మాటలు తప్ప మరొకటి లేదు. “కాళేశ్వరం నేరస్థుడు కేసీఆరా? హరీష్ రావా? తేల్చి చెప్పాలి”

కెసీఆర్ కు, కేటీఆర్ కు రెస్ట్ ఇచ్చి బీఆర్ఎస్ బాధ్యతలు హరీష్ రావు తీసుకున్న తర్వాత



మాట్లాడాలి. నిధుల అంశం:


11,670 కోట్లు ఖర్చయిన తర్వాత సడన్ గా ఆపడం కమిషన్ల కోసమే కదా. 158 మీటర్ల కోసం మేము మాట్లాడితే, బీఆర్ఎస్ 120 మీటర్ల కోసం కమిషన్ల కోసం పాకులాడింది. కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాం. మల్లన్నసాగర్ ను తప్పుడు పద్ధతిలో నిర్మించారు. దీనివల్ల కరీంనగర్ జిల్లాకు ముప్పు ఉంది. తెలంగాణ రాష్ట్రం మొత్తం వాడేంత కరెంటు, ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకు వినియోగమవుతోంది.

వైఎస్సార్ గారు చేపట్టిన అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని బీఆర్ఎస్ రేవంత్ రెడ్డి గారు గడీల పాలన బద్దలు కొట్టి ప్రజా పాలన అందిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు , నాయకులు పూజర్ల శంభయ్య గారు , చామల శ్రీనివాస్ గారు , పన్నాల రాఘవరెడ్డి గారు , నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య గారు , టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న గారు , కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్ కుమార్ గారు , మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య గారు , నాయకులు చౌవుగోని శ్రీనివాస్ గారు , యాసారపు వెంకన్న గారు తదితరులు పాల్గొన్నారు..






సంక్షేమ పాలనతో సరికొత్త చరిత్ర సృష్టించిన మహనీయుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేదల పెన్నిధి దివంగత నేత డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు







# నార్కెట్‌పల్లి పట్టణ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి

నార్కెట్‌పల్లి పట్టణ రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఈరోజు నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకుల సమావేశానికి మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గౌరవ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారు సానుకూలంగా స్పందించి, ఈరోజు సాయంత్రం ప్రత్యేకంగా సమయం ఆఫీస్ పన్నాల గూడెం నకిరేకల్ లో కేటాయించడం ఎంతో అభినందనీయం.ఈ సమావేశంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలు, ప్రజల అభిప్రాయాలు, సంబంధిత అధికారులతో పాటు రోడ్డు కాంట్రాక్టర్‌తో సమగ్రంగా చర్చించి, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు నిర్ణయించారు.



ఇది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు... నార్కెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి కీలకమైన నిర్ణయాత్మక సమావేశం. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులు వేగవంతం కావాలంటే ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరం.
అందువల్ల రాజకీయాలకు అతీతంగా, పార్టీ భేదాలు పక్కనపెట్టి, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకే తాటిపై నిలబడి నార్కెట్‌పల్లి అభివృద్ధికి తమ మద్దతు తెలియజేయాలని పట్టణ ప్రజలకు హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నాము.
“పార్టీలు వేరు కావచ్చు... కానీ నార్కెట్‌పల్లి అభివృద్ధి ఒక్కటే మన అందరి లక్ష్యం.”
జై నార్కెట్‌పల్లి -- అభివృద్ధే మన ధ్యేయం!
ఇట్లు
నార్కెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ

# వైఎస్సార్ ఆశయాలే ప్రజాసంక్షేమానికి మార్గదర్శకం: ఎమ్మెల్యే బాలు నాయక్

**నల్లగొండ, జులై 8 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ పున్న కైలాష్ నేత అధికార ప్రతినిధి సీరాజ్ ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. రైతులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆయన ఎన్నో చారిత్రాత్మక పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో



విశేష మార్పు తీసుకొచ్చారని అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతులకు రుణ సౌకర్యాలు, ఆరోగ్యశ్రీ, ఫీజు తిరిగి చెల్లింపు పథకం, ఇందిరమ్మ గృహాలు, ‘108’ అత్యవసర అంబులెన్స్ సేవలు, ‘104’ ఆరోగ్య సేవలు, జలయజ్ఞం వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన దూరదృష్టి గల నాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో అమలు చేసి రాష్ట్ర పురోగతికి విశేషంగా దోహదపడిందన్నారు.ప్రజల కోసమే నిరంతరం శ్రమించిన నిజమైన ప్రజానాయకుడు వైఎస్సార్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.





RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట










# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ రిటైర్మెంట్

న్యూజెర్సీ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16 పోరులో నార్వే చేతిలో బ్రెజిల్ 2-1 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ దారుణ ఓటమి తర్వాత బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు నేమార్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే 34 ఏళ్ల నేమార్ భావోద్వేగానికి గురవుతూ.. తన 16 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 'సెలెకావో' (బ్రెజిల్ జట్టు)తో తన ప్రయాణం ముగిసిందని స్పష్టం చేశాడు. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో నార్వే ఆటగాడు ఎర్లింగ్ హాలాండ్ చివరి నిమిషాల్లో వరుసగా రెండు గోల్స్ చేసి బ్రెజిల్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. స్టాపేజ్ టైమ్‌లో నేమార్ పెనాల్టీని గోల్‌గా మలిచినప్పటికీ బ్రెజిల్‌కు ఓటమి తప్పలేదు. మ్యాచ్ అనంతరం నేమార్ మాట్లాడుతూ.. "నేను ఎంతో ప్రయత్నించాను, కానీ ఇక అంతా ముగిసింది. నేను ఇక్కడే ప్రారంభించాను, ఇక్కడే ముగించాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గాయంతోనే వరల్డ్ కప్‌కు వచ్చిన నేమార్.. ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు.

# ఇదే నా చివరి ప్రపంచకప్..

## క్రిస్టియానో రొనాల్డో కీలక ప్రకటన


పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌పై ఒక కీలక ప్రకటన చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంటే తన కెరీర్‌లో చివరిదని ఆయన స్పష్టం చేశాడు. స్పెయిన్‌తో జరగనున్న రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తన భవిష్యత్తు ప్రణాళికలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. ఈ సందర్భంగా రొనాల్డో మాట్లాడుతూ.. "ఈ ప్రపంచకప్‌ను వీలైనంత ఎక్కువగా ఆస్వాదించాలనుకుంటున్నాను. ఎందుకంటే ఇదే నా చివరి ప్రపంచకప్. అయితే, రేపటి మ్యాచే ఈ టోర్నీలో నా చివరి గేమ్ కాకూడదని ఆశిస్తున్నాను" అన్నాడు. 41 ఏళ్ల రొనాల్డోకు ఇది ఆరో ప్రపంచకప్ కావడం విశేషం. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడు గోల్స్ సాధించాడు. వీటిలో ఒకటి నాకౌట్ దశలో చేసినదే. తన సుదీర్ఘ కెరీర్‌లో ప్రపంచకప్‌లలో మొత్తం 11 గోల్స్ నమోదు చేశాడు. రిటైర్మెంట్‌పై పదేపదే ప్రశ్నలు అడగవద్దని మీడియాను కోరాడు. "నేను ఎప్పుడు రిటైర్ అవ్వాలనుకుంటే అప్పుడే అవుతాను. మీరు కోరుకున్నప్పుడు కాదు. ఈ ప్రశ్న అడగడం సమయం వృథా. నా దృష్టి మొత్తం రేపటి మ్యాచ్‌పైనే ఉంది" అని స్పష్టం చేశాడు.




# శ్రీలంకపై అన్వయ్ ద్రవిడ్ మెరుపు ఇన్నింగ్స్..


భారత క్రికెట్ దిగ్గజం, 'ది వాల్' రాహుల్ ద్రవిడ్ క్రికెట్ వారసత్వాన్ని ఆయన చిన్న కుమారుడు అన్వయ్ ద్రవిడ్ ఘనంగా ముందుకు తీసుకెళుతున్నాడు. శ్రీలంక అండర్-19 జట్టుతో నేడు జరిగిన రెండో యూత్ వన్డేలో ఈ యువ వికెట్ కీపర్-బ్యాటర్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. మహింద రాజపక్స అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కేవలం 67 బంతుల్లోనే 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేసి భారత జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 19వ ఓవర్ ముగిసేసరికి 81 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన 17 ఏళ్ల అన్వయ్ ద్రవిడ్, మరో బ్యాటర్ అర్జున్ రాజ్‌పుత్ (76 పరుగులు) తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 145 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. ముఖ్యంగా అన్వయ్ దూకుడుగా ఆడుతూ కేవలం 47 బంతుల్లోనే తన తొలి యూత్ వన్డే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడు చూసి శతకం ఖాయమనిపించినా, శ్రీలంక లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గిమ్హాన్ మెండిస్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# హృత్రిక్, సుసానే విడాకులు

హృతిక్ రోషన్, సుసానే ఖాన్ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. విడాకుల తర్వాత సుసానే రూ.400 కోట్ల భరణం డిమాండ్ చేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆమె సోదరి ఫరాఖాన్ తాజాగా స్పందించారు. ఈ విడాకులు ఇరువర్గాల అంగీకారంతోనే జరిగాయని.. ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. హృతిక్ సుసానే విడాకులపై సోషల్ మీడియాలో, బయటా పెద్ద రచ్చ జరిగింది. వారి వ్యక్తిగత జీవితంపై చాలా మంది రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, వారిద్దరూ ఆ క్లిష్ట పరిస్థితిని ఎంతో గౌరవప్రదంగా, హుందాగా ఎదుర్కొన్నారు. ఇక.. సుసానే రూ.400 కోట్ల భరణం తీసుకున్నారన్న వార్తల్లో నిజం లేదు. భరణం తీసుకుని ఆమె మరింత ధనవంతురాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. అవి చూసి నా మనసు ఎంతో బాధపడుతోంది. ఆ వార్తలు పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. దీంతో ఈ వార్తలకు బ్రేక్ పడింది. హృతిక్ రోషన్, సుసానే ఖాన్ డిసెంబర్ 2014లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు (రెహాన్, హ్రిదాన్) ఉన్నారు. విడాకులు తీసుకున్నప్పటికీ.. తాము మంచి స్నేహితులుగా ఉంటూ తమ పిల్లల బాధ్యతలను చూసుకుంటున్నట్లు హృతిక్ తెలిపారు.

# నిర్మాతగా ప్రదీప్ రంగనాథ్ కొత్త అవతారం

వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమిళ యువ నటుడు, దర్శకుడు ప్రదీప్ రంగనాథ్ ఇప్పుడు నిర్మాతగా అవతారం ఎత్తబోతున్నారు. లవ్ టుడే, డ్రాగన్ వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఆయన, ఇటీవల విడుదలైన సినిమాతో మాత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయారు. ఈ సినిమా నిరాశపరిచినప్పటికీ ప్రదీప్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నటుడు, దర్శకుడు, కథా రచయిత, గేయ రచయితగా తన ప్రతిభను చాటుకున్న ప్రదీప్ రంగనాథన్.. ఇప్పుడు నిర్మాతగానూ అడుగుపెడుతున్నారు. తాజాగా పీఆర్ షో అనే సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఆయన, ఆ బ్యానర్‌పై తొలి చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో 'ప్రేమలు', 'డ్యూడ్' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మమిత బైజు కథానాయికగా నటిస్తోంది. దర్శకుడిగా పేరు తెచ్చుకుని, ప్రస్తుతం నటుడిగానూ రాణిస్తున్న అశ్వత్ మారిముత్తు కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఈ సినిమాతో అనామిక మహి వెండితెరకు పరిచయం కానుండగా, తెలుగు నటుడు శివాజీ సొంటినేని, నటి స్వాసిక ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ 'ది ఆల్ఫా యూనిట్'. ఆరుగురు యువ దర్శకులతో ఫిల్మ్‌మేకింగ్ చేయడం. విశాల్ టీఆర్, యశ్ వి, నరేన్ సౌదా, చాణక్యన్ ఆర్, ధనుష్ కుమార్, ఇళంపరితి ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించనున్నారు.







# ఏఐ సాయంతో డీప్‌ఫేక్ చిత్రాలు

## బాంబే హైకోర్టును ఆశ్రయించిన ప్రీతిజింతా

బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింతా బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వాడి సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రాలు, మార్ఫింగ్ చేసిన అసభ్యకర కంటెంట్‌కు వ్యతిరేకంగా ఆమె కోర్టుకు వెళ్లింది. ఈ కంటెంట్‌ను ఇంటర్నెట్ నుండి పూర్తిగా తొలగించేలా అత్యవసర ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మాధవ్ జామదార్.. కంటెంట్‌ను వెబ్‌సైట్ల నుండి తొలగించడానికి ఒక సులువైన విధానాన్ని రూపొందించాలని ఇరు పక్షాలకు సూచించింది. కాగా దీనిపై తదుపరి విచారణ జూలై 6న జరగనుంది. ప్రీతి జింతా దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో గూగుల్, మెటా వంటి సోషల్ మీడియా సంస్థలతో పాటు డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను ప్రతివాదులుగా చేర్చారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434